# వినియోగహక్కు

www. viniyogahakku.com

**viniyogahakku**

**consumers news website**

E-mail:
viniyogahakku@gmail.com

సెల్ - 9948774542

ఎడిటర్–డివి. లక్ష్మీనారాయణ

21 జనవరి 2018 గుంటూరు


# చట్టాల అమలుతీరు పర్యవేక్షించే వ్యవస్థ ఉండాలి

మనదేశంలో భారత శక్షాస్మృతి కాకుండా ఇంకా వేలల్లో కేంద్ర,రాష్ట్ర చట్టాలు ఉన్నాయి.ఇవి కాకుండా కాలానుగుణంగా ఆయా చట్టాలకు అనుగుణంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జారీచేసే ఉత్తర్వులు,సర్క్యులర్లు అనేకం ఉన్నాయి.వాటిని ఖచ్చితంగా అమలు జరిపితే న్యాయ స్థానాలపై సగానికి సగం పనిభారం తగ్గుతుంది.అందువలన మొదట చట్టాల అమలు పర్యవేక్షించి అవసరమైన చర్యలు చేపట్టే ప్రత్యేక సంస్థలు మండల,జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయాలి.ఇవి చట్టాల అమలుపై ఏర్పడేసివిల్ తరహా వివాదాలను ప్రాధమిక పరిశీలన,విచారణ జరిపి అమలుకి ఆదేశాలు జారీచసే విధంగా ఉండాలి.వివాదాలకు సంభంధించి కావాల్సిన పత్రాలు సేకరించి,సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసి ఆయా పార్టిల వాదనలకు అనుగుణంగా ఆదేశాలు జారీచేయాలి.ఈ సంస్థ జారీచేసే తీర్పుని అంగీకరించని ఏ పార్టి అయినా న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు.అయితే సంస్థ ఆదేశాలపై సమీక్షకి (అంటే అప్పీలు) మాత్రమే అవకాశం ఉంటుంది.అలాచేయుటం వలన సాధారణ న్యాయస్థానాలకు సాక్షుల విచారణ ఇతర అంశాల్లో కాలయాపన ఉండదు.

కాగా, ప్రస్తుత పరిస్తతి ఎలాఉన్నదంటే,మనకి ఏదైనా అంశంలో ఒక అధికారితో వివాదం ఏర్పడితే మొదట సమాచార హక్కు చట్టం క్రింద అవసరమైన రుజువు పత్రాలు సేకరించాలి.అందుకు నెలనుండి రెండు సంవత్సరాలు కాలహరణం కావచ్చు.అప్పటికి అన్ని ఆధారాలు లభించకపోవచ్చు. అపుడు అందుబాటులో ఉన్న ఆధారాలతో కోర్టుని ఆశ్రయించాలి.అక్కడ ఎంత కాలహరణం జరుగుతుందో తెలీదు.సమస్య తీవ్రతనిబట్టి మధ్యంతర ఆదేశాలు పొందాలంటే అది భారిఖర్చుతో కూడినపని.ఈ వ్యతిరేక పరిస్తితులే ప్రజలను అవినీతికి సహకరించేలా , అవినీతితో సర్దుకుపోయేలా చేస్తున్నాయి. నిభంధనల అమలు అనేది సిఫారుసులు ,పైరవీలు,పైసల ప్రాతిపదికగా జరుగుతున్నాయి. ఏదైనా ఒక నిభంధన అమలు కాకపోయినా,ఉల్లంఘన జరిగినా అది నిర్ధారణ జరగటానికి సైతంపెద్దమొత్తం ఖర్చుచేసి హైకోర్టు దాకా పోవాల్సివస్తోంది. ఈ కారణంగానే ఏ అండా,సిఫారుసులేనివారు ఎంతోకొంత ముడుపులుఇచ్చి తమ అవశరాలు నెరవేర్చుకుంటున్నారు. ఈ పరిస్తితులు తొలగించవలసిన అవశరం ఎంతైనా ఉంది.అలాకాకుండైె ఎన్ని చట్టాలుచేసినా వాటిఅమలు ప్రశ్నార్ధకంగానే ఉంటుంది. ఏ పౌరుడైనా అధికారిక పత్రాలకు సంభంధించి ఏ సమాచారమైనాగాని కోరిన వెంటనే లభించే అవకాశం కల్పించాలి.ప్రస్తుతం సమాచార చట్టం ఉన్నాగాని నిజాయితీ,సమర్ధత లేనిచోట కావాల్సిన సమాచారం కోసం వేలాదిరూపాయలు ఖర్చుచేసి హైకోర్టుని ఆశ్రయించాల్సివస్తున్నది. ఏ వ్యక్తి అయిన కోరిన సమాచారం పొంది తీర్పు కొరకు మాత్రమే కోర్టుని ఆశ్రయించాల్సిన పరిస్తితి కల్పించాలి.అపుడు అవినీతి చాలావరకు అదుపులోకి వస్తుంది.సమాచారం పొందటం ప్రాధమిక హక్కుగా,సమాచార నిరాకరణ,గోప్యత తీవ్ర నేరంగా పరిగణించాలి.అపుడు చట్టాలు ఖచ్చితంగా అమలు జరుగుతాయి.ఎక్కడ సమాచార గోప్యత ఉంటుందో అక్కడ భయంకరమైన అవినీతి తిష్ఠవేసి ఉంటుంది.చట్టాల విషయంలో కొంతవరకు ప్రజలలో చైతన్యం ఉన్నది.కాని అమలు విషయంలోనే సమస్యలు ఎదురౌతున్నాయి.ఉదాహరణకు---సహజంగా కొన్ని దుకాణాలలో వినియోగదారులు కోరినా కోరకపోయినాగాని కొనుగోలు చేసిన వస్తువులకు బిల్లులు ఇస్తారు.అయితే మరికొన్ని దుకాణాలలో బిల్లులు ఇచ్చేప్రశ్నేలేదు.కొత్తగా ఇటీవల వచ్చిన జియస్టి ప్రకారం కనీస మొత్తం దాటితే తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలి.అయితే ఇప్పటికి బిల్లు ఇచ్చే అలవాటులేని దుకాణాలలో ఎవరైనా బిల్లు డిమాండ్చేస్తే మాటకి మాట పెరిగి వినియోగదారుని గూబ గుయ్యమనిపిస్తారు.దానిపై పోలీసులకు ఫిర్యాదుచేస్తే వ్యాపారి పలుకుబడి కలిగిన వాడైతే ఫిర్యాదు బుట్టదాఖలు అవుతుంది.అదేమని ప్రశ్నిస్తే లాఠీతో నాలుగు తగిలిస్తారు.దాంతో షాపులో రెండు పోలీస్ స్టేషన్లో నాలుగు మొత్తం ఆరుపడ్డాక తత్వం బోధపడుతుంది. అపుడు ఏంజరిగినా చట్టాల ఊసెత్తకూడదని జ్ఞానోదయం అవుతుంది.ఇలాంటి పరిస్ధితిలో ఎన్ని చట్టాలు ఉన్నా,చట్టాల విషయంలో ఎంత చైతన్యయం ఉన్నా వృధాయే.చట్టాన్ని నిభంధనలను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా కటకటాలపాలయ్యే పరిస్తితి వస్తుందనే భయం ఉంటే ఏ చట్టం అయినాగాని సక్రమంగా అమలుజరుగుతుంది.అపుడు అవినీతి సైతం అదుపులోకి వస్తుంది.అవినీతి అంటే కోట్లాది రూపాయలు దిగమింగటమే కాదు.చట్టాలను నిర్వీర్యం లేక దుర్వినియోగం చేయటం తద్వారా వ్యక్తులను,సంస్ధలను కస్టనస్టాలకు గురిచేయటం సైతం అవినీతిలో ఒక భాగమే.ఇలాంటి రుగ్మతలు అరికట్టే వ్యవస్ధను ఏర్పాటుచేస్తే వాటి ఫలితాలు సామాన్య ప్రజానీకానికి అందుబాటులోకి వస్తాయి.చట్టాల వాటి నిభంధనల అమలుకి న్యాయస్ధానాలను ఆశ్రయించటం ఒక్కటే ప్రస్తుతం సామాన్య ప్రజలకు ఉన్న ఏకైక మార్గం.అది చాలా ఖరీదైన వ్యవహారమే కాకుండా సంవత్సరాల తరబడి నిరీక్షించాలి.అదే లంచాలు కుమ్మరిస్తే ఏ అర్హత లేకపోయినాగాని ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు.ఏ చట్టానైనా ఉల్లంఘించవచ్చు.మన చేతిలో అక్రమమో సక్రమమో దండిగా డబ్బు ఉండాలేగాని మనదేశంలో కాని పనంటూలేదు.డబ్బు వెదజల్లకపోతే ఏఒక్క పనికాదు.ఈ పరిస్ధతిని తొలగిస్తే అపుడు చట్టాలు సక్రమంగా అమలు జరుగుతాయి.డబ్బు అధికారం ఉంటేఏ చట్టానైనా చుట్టచుట్టి అటకెక్కించవచ్చనే భరోసా ఉన్నంతకాలం ఏ చట్టం అయినా వికలాంగుల జాబితాలేనే ఉంటుంది.కొన్ని ఇతర దేశాలలో ఉన్నత స్ధానాల్లో ఉన్నవారిని సైతం చిన్న స్దాయిఉద్యోగి చట్టం ముందునిలబెట్టే పరిస్దితులు ఉన్నాయి.కాని తద్విరుద్ధంగా మన దేశంలో చట్టాలు ఇలా అవిటితనంతో అఘోరిస్తున్నాయి. కనీసం న్యాయస్ధానాలన్నా క్రియాశీలకంగా ఉండబట్టి కనీసం సంపన్నులన్నా కయినా న్యాయం జరుగుతోంది.చట్టాల అమలుకి ఏమి చేయాలో పాలకులకు బాగా తెలుసు .కాని ఆ ఆలోచన పాలకులకు లేకపోవటం దురదృష్టకరం.

## సంపాదకీయం

# అవినీతికి ఆసరా నిజాయితీకి పాతర

ప్రతి సంవత్సరం డిసెంబరు 9వ తేదీన ప్రపంచ వ్యాపితంగా అవినీతి నిరోధక వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటున్నాము. అనేక మొక్కుబడి, అపహాస్య దినోత్సవాలలో ఇదొకటి. అవినీతి అనేది విశ్వవ్యాపితమని అది ఏ ఒక్కరికో పేటెంటు హక్కు కాదని సర్దుకుపోవలసిన, తప్పనిసరిగా భరించాల్సిన వాటి జాబితాలో అదొకటని రాజకీయ నాయకులు ఎపుడో సెలవిచ్చారు. గాలి జొరబడని చోటు ఉంటుందేమోగాని అవినీతి అడుగుపెట్టని వృత్తిగాని వ్యవస్థగాని దాదాపు ఉండదు. ఇందుగలడందు లేరని సందేహము వలదు ఎందెందు వెదకిన అందెందే కలడు శ్రీహరి అన్నారు లోగడ. కాని ఇపుడు ఆ శ్రీహరి స్థానంలో అవినీతి తిష్టవేసింది. శ్రీహరి ఉన్నాడనేది కేవలం ఒక నమ్మకం మాత్రమే. కాని అవినీతి ఉన్నదనేది కంటికి కనిపించే కులమత, వర్గభేదం లేకుండా అందరిని పట్టి పీడించే ప్రత్యక్ష నిదర్శనం. అవినీతి బారినపడే విషయంలో సమానత్వం 100 శాతం అమలు జరుగుతోంది. మనతన భేదం లేదు. అవినీతికి అందరూ ఒక్కటే. అవినీతి అనే పదానికి సమానార్ధాలుగల ఎన్నో పర్యాయ పదాలు ఉన్నాయి. మరెన్నో చర్యలు, అవినీతికి అనుభంధ బంధుగణంగా ఉంటాయి. అవినీతి నిరోధక చట్టంలో పబ్లిక్ సర్వెంట్ల (ప్రభుత్వ సేవకుల) కొన్ని చర్యలు అవినీతిగా పరిగణింపబడతాయి. ఇక సాధారణ ప్రజానీకానికి తెలిసినంతవరకు వ్యక్తిగత ప్రయోజనాల కొరకు, పగ, ప్రతీకారాల కోసం న్యాయం, ధర్మం, నీతి తప్పటం, అక్రమాలు, అదికార దుర్వినియోగం, చేయాల్సిన విధులు నిర్వర్తించకపోవటం, చేయకూడనివి చేయుటం, ఏదేని చట్టాన్ని, వాటి నిభంధనలను ఉల్లంఘించటం లేక దుర్వినియోగం చేయటం సైతం అవినీతిగా భావిస్తారు. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఏ విషయంలో ఎవరైనాసరే నీతి తప్పటం అవినీతే అవుతుంది. అవినీతి కేవలం ఒక్క పబ్లిక్ సర్వెంట్లకే పరిమితం కాదు. ప్రయివేటు వ్యక్తులకు సైతం వర్తిస్తుంది. చేయకూడనిపని అంటే నిభంధనలకు విరుద్ధమైన పనికోసం ప్రయివేట్ వ్యక్తులు పబ్లిక్ సర్వెంట్లకి లంచాలు ఎరవేస్తారు. దాంతో లంచాలకు అలవాటుపడి తమ విధి నిర్వాహణలో భాగంగా నిభందనలకు అనుగుణంగా చేయాల్సిన పనులకు సైతం వ్యక్తిగత ప్రయోజనాలు ఆశిస్తారు. కారణం తమ విధులలో ఎక్కడా భాద్యత, జవాబుదారి లేకపోవటం, అరకొరగా ఉన్నాగాని వాటిని యధేచ్ఛగా ఉల్లంఘించినాగాని సామాన్య ప్రజానీకంతో వచ్చే ఇబ్బంది ఏమి ఉండదు. పబ్లిక్ సర్వెంట్ల నిర్ణయాలను ప్రశ్నించాలంటే పరిపాలనా పరంగా అవకాశాలు తక్కువ. అదే న్యాయపోరాటం చేయాలంటే అది చాలా ఖరీదైన వ్యవహారమే కాకుండా సుదీర్ఘకాలం నిరీక్షించాలి. న్యాయపోరాటం చేయాలంటే పూర్వీకులు ఇచ్చిన ఆస్తులు దండిగా ఉండాలి. లేదా నీతితప్పి పోగేసిన అక్రమ సంపాదన అయినా గోతాలతో ఉండాలి. ఈ రెండు ఉన్నవాళ్ళు వాటిని కాపాడుకోటానికి ఇంకా సంపద పెంచుకోటానికి ఆశక్తి చూపుతారేగాని కోర్టు పక్షిలా కోర్టుల చుట్టూ తిరుగుతూ అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేయరు. ఇక సాధారణ ప్రజానీకం పబ్లిక్ సర్వెంట్ల నిర్ణయాలు, చర్యలు ప్రశ్నించే అవకాశవే లేదు. ఎందుకంటే ఖరీదైన న్యాయాన్ని కొనలేరు. పరిపాలనాపరంగా ప్రయత్నించినా చెవిటివాని ముందు సంఖం ఊదిన చందంగా ఉంటుంది. అందువలన సామాన్యులు అవినీతితో సహజీవనం చేయకతప్పదు. కాగా నిజాయితీ పరులైన పబ్లిక్ సర్వెంట్ల్లు విధి నిర్వాహణలో తమ నిర్ణయాలకు సంభంధించి నిరాధార, వేధింపులలో భాగంగా కోర్టులలో విచారణలు ఎదుర్కొనే పరిస్తితి ఏర్పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని నిభంధన ఏర్పరిచారు. కాని ప్రస్తుతం ఆ నిభంధన విచ్చలవిడిగా అవినీతికి పాల్పడే పలువురు పబ్లిక్ సర్వెంట్లకి రక్షణ కవచంగా ఉపయోగపడుతోంది. నేరుగా లంచం తీసుకుంటూ దొరికిపోయినాగాని లేక కోట్ల రూపాయలు అక్రమంగా కూడబెట్టినాగాని ప్రాసిక్యూషనకి ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. పాలకులు ఎట్టి పరిస్తితిలో ఈ నిభంధన రద్దు చేయరు. ఎందుకంటే తమకి అనుకూలంగా ఉన్నవాళ్ళని ఆదుకోటానికి ఈ నిభంధన చాలా అవశరం. అందుకనే ఏ పార్టీ అధికారంలోకి వచ్చినాగాని పబ్లిక్ సర్వెంట్లలో అవినీతికి రక్షణ కవచంగా ఉన్న ఈ అనుమతి నిభంధన మాత్రం రద్దు చేయరు. ఈ నిభంధన రద్దులేక సవరణ చేయకుండా అవినీతిని అరికట్టడమనేది అసాద్యం. అవినీతి, అధికార దుర్వినియోగం, నిర్లక్ష్యం తదితర రుగ్మతలకు సంభంధించి పబ్లిక్ సర్వెంట్లపై కేసు దాఖలుకి ఆధారాలు ఉంటే ప్రభుత్వ అనుమతి అవశరం లేదని పాత నిభంధన సవరిస్తే అవినీతి వేగానికి బ్రేకులు పడతాయి. అలాగే అవినీతి, అధికార దుర్వినియోగం, నిర్లక్ష్యం తదితర ఆరోపణలకు సంభంధించి ఆధారాలు ఉంటే బాధితులు సంభంధిత పబ్లిక్ సర్వెంట్లపై ఎవరి అనుమతి కోసం నిరీక్షించాల్సిన అవశరం లేకుండా నేరుగా కోర్టులో కేసు దాఖలు చేయటానికి వీలుగా చట్ట సవరణలు చేయాలి. అపుడు అవినీతి సగానికి సగం తగ్గుతుంది. అలాగే అర్ధ న్యాయస్ధానాలుగా పరిగణింపబడే వినియోగదారుల ఫోరాలు, సమాచార కమీషన్‌లు, మానవ హక్కుల కమీషన్‌లు, రాష్ట్రాల లోకాయుక్త సంస్ధలు, ప్రెస్ కౌన్సిల్ తదితర సంస్ధల పెద్దలకు ఉన్న ప్రత్యేక రక్షణ నిభంధనలు రద్దు చేయుటమో, సవరించటమో చేయాలి.

ఇక ప్రయివేట్ అవినీతి సైతం నానాటికి తీవ్ర రూపం దాలుస్తోంది. ఆహార పదార్ధాల, ఔషధాలు కల్తీ, నకిలి, నాసిరకం వస్తు సేవలు, వివధ పన్నులు ఎగవేసి నల్లడబ్బు పోగేయటం, అధికారికంగా లెక్కల్లోకిరాని వివిధ చట్ట విరుద్ధ సంపాదన ఇదంతా ప్రయివేట్ అవినీతే. ఈ ప్రయివేటు అవినీతికి ప్రత్యక్ష్యంగా పబ్లిక్ సర్వెంట్ల మద్దతు, పరోక్షంగా రాజకీయ నాయకుల పత్తాను, చట్టాల్లో లొసుగులు కొంత కారణంగా కనపడుతోంది. పబ్లిక్ సర్వెంట్లను జవాబుదారి చేయాలంటే సరిపడ యంత్రాంగం ఉండాలి. ఏ ప్రభుత్వ శాఖ చూసినా సిబ్బంది, అధికారుల కొరతతో సతమతమవుతోంది. నలుగురు చేసేపని ఒకరితో చేయిస్తే వారిని జవాబుదారి చేయలేము. పనిభారం సాకుతో లంచం ఇస్తేగాని ఏ పనిచేయరు. అవశరాలకు అనుగుణంగా ప్రభుత్వ కార్యాలయాలలో సిబ్బంది, అధికారులు ఉంటే వారిని భాద్యులను చేయవచ్చు. కాని ఆ దిశగా ప్రభుత్వాలు ప్రయత్నాలు చేయవు. అంతదాకా ఎందుకు ఈ సరికే అమలులోఉన్న సమాచార హక్కు చట్టం ఖచ్చితంగా అమలు జరిపితే ఎన్నో అవినీతి వీర గాధలు వెలుగులోకి వస్తాయి. పాలకులు సమాచార హక్కు విషయంలో గోప్యతకి తావు లేకుండా తగు చర్యలు చేపడితే చాలా వరకు అవినీతి, అధికార దుర్వినియోగం తగ్గుముఖం పడుతుంది. న్యాయ వ్యవస్ధతోసహా చట్ట ప్రకారం ఖచ్చితంగా పౌరులు కోరిన సమాచారం అందజేసేలా చర్యలు చేపడితేసత్‌ఫలితాలు ఉంటాయి. అలాకాక పోవటం వలన చట్టం ఎన్నో విధాల నిర్వీర్యం అవుతోంది. అలాకాకపోతే చట్టం ఎలా నిర్వీర్యం అవుతుందో పరిశీలిస్తే.....దిగువ స్ధాయి కోర్టులకు సంభంధించి ఎంతమంది మెజిస్ట్రేట్‌ల, సిబ్బందిపై ఏ తరహా ఎన్ని ఫిర్యాదులు అందాయో, ఎంతమందిపై చర్యలు తీసుకున్నది, ఇంకా ఎన్ని పెండింగులో ఉన్నాయో సమాచారం కోరుతూ ఒక అర్జిదారు హైకోర్టు ప్రజా సమాచార అధికారికి దరఖాస్తు చేస్తే, పిఐఓ, అప్పీలు అధికారి, సైతం నిరాకరించారు. కారణం విచారణలు ఎదుర్కోవటం, చర్యలకి గురికావటం మొదలైన విషయాలు న్యాయమూర్తుల వ్యక్తిగతమైనవట, గోప్యంగా ఉండాల్సిన అంశాలట అందుకని సమాచారం నిరాకరించారు. దిగువ స్ధాయి కోర్టులో అవినీతికి పాల్పడిన ఒక ఉద్యోగిపై విచారణ జరిగింది కనుక తీసుకున్న చర్యలు ఏమిటో తెలియజేయమని ఒక దరఖాస్తు దాఖలుకాగా జిల్లా కోర్టు ప్రజా సమాచార అధికారి నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. అలాగే ఒక మెజిస్ట్రేట్ కోర్టులో సిబ్బంది శిక్షపడిని నేరస్తునితో కుమ్మక్కు అయి ఉత్తర్వుకాపి మాయంచేసి నేరస్తుని శిక్షనుండి తప్పించారు. దానికి సంభంధించి రికార్డు పూర్వక ఆధారాలతో ఫిర్యాదు దాఖలు అయినాగాని తీసుకున్న చర్యలు ఏమిలేవు.. చర్యల గురించి గత 3 సంవత్సరాలుగా సమాచార చట్టం క్రింద ఎన్ని అర్జిలు దాఖలు చేసినాగాని సంభంధిత జిల్లా కోర్టు పిఐఓ కాని అప్పీలు అధికారిగాని ఈ నాటికి తీసుకున్న చర్యల సమాచారం పంపలేదు. సంవత్సరాలు గడిచినాగాని విచారణ పేరుతో కాలయాపనచేస్తూ చర్యలు తీసుకోరు. సమాచారం చెప్పరు. ఇలాంటి ఉదాహరణలు ఎన్నో చెప్పవచ్చు. అవినీతికి ఇంతగా మద్దతు లభిస్తుంటే అవినీతి నిరోధానికి అవరోధాలను తొలగించకుండా అవినీతిని అరికట్టడం అసాధ్యం.

# వినియోగదారుల సహాయ, సంక్షేమ కేంద్రం,

( రిజిస్టర్డు నంబరు -98/1991,) 4/14, బ్రాడీపేట. గుంటూరు-522002.ఏపి

## విద్యుత్ ఫోరంలో (తిరుపతి) సభ్యులు సఫలీకృతమైన కేసుల వివరాలు

## (16-3-1991నుండి31-12-2017వరకు)

| ఫిర్యాదీ పేరు , చిరునామా | ఎవరిపై ఫిర్యాదు చేసారు‘? | ఎందు నిమిత్తం‘? | కేసు నంబరు | తీర్పు తేదీ- | ఫలితము |
|---|---|---|---|---|---|
| 1 వి.కోమలాదేవి, గుంటూరు | ఏ.ఇ , డి-5 , ఇతరులు | అధిక బిల్లు గురించి | సి.జి. 52/2006 | 27/1/2006 | ,పరిహారం మంజూరు |
| 2 సి.వి. కృష్ణారావు, గుంటూరు | ఏ.ఇ , డి-8 , ఇతరులు | బరస్ట్ మీటరు డబ్బువాపస్ కొరకు | సి.జి. 67/2006 | 6/3/2006 | డబ్బు వాపస్‌కి ఆదేశాలు |
| 3 సి,హెచ్.సుబ్రహ్మణ్య శాస్త్రి, | ఏ.ఇ , డి-8 , ఇతరులు | రీ కనెక్షన్ చార్జి వాపస్ గురించి | సి.జి. 43/2006 | 19-10-2006 | ॥ |
| 4) యం.వి.పాల్, గుంటూరు | ఏ.ఇ , డి-6, ఇతరులు | అధిక బిల్లు గురించి | సి.జి. 42/2006 | 19-10-2006 | బిల్లు తగ్గింపుకి ఆదేశం |
| 5)యస్.వెంకటేశ్వర్రావ్, గుంటూరు | ఏ.ఇ , డి-4, ఇతరులు | అధిక బిల్లు గురించి | సిజి. 33/2007 | 311-2007 | బిల్లు తగ్గింపుకి ఆదేశం |
| 6 పి.శ్రీనివాసరావు, గుంటూరు | ఏ.ఇ , డి-6, ఇతరులు | అధిక బిల్లు గురించి | సి..జి. 4-2009 | 18-5-2009 | సమస్య పరిస్కారం, ముగింపు |
| 7 యం.కోటేశ్వర్రావు, గుంటూరు | ఏ.ఇ , డి-6, ఇతరులు | అధిక బిల్లు గురించి | సి.జి. 18/2009 | 28-6-2009 | బిల్లు తగ్గింపుకి ఆదేశం |
| 8 ఆర్.నాగేశ్వరరావు,గుంటూరు | ఏ.ఇ , డి-5, ఇతరులు | అధిక బిల్లు గురించి | సి.జి 36/2009 | 25-9-2009 | బిల్లు తగ్గింపుకి ఆదేశం |
| 9 డి.వి.ఎల్,నారాయణ,గుంటూరు | యస్,ఇ, గుంటూరు | అధిక సెక్యూరిటీ డిపాజిట్ గురించి | సి,జి.223/2011 | 3-12గీ2011 | బిల్లు తగ్గింపుకి ఆదేశం |
| 10 పి.శ్రీనివాసరావు,గుంటూరు | ఏ.ఇ, డి.-3, ఇతరులు | తప్పు బకాయి నోటీసు గురింటి | ు | 13-3-2013 | నోటీస్ రద్దు, చర్యలకు ఆదేశం |
| 11 యం,సత్యన్నారాయణ,గుంటూరు | ఏ.ఇ , డి-2 , ఇతరులు | అధిక బ్యాక్ బిల్లింగ్ గురించి | సి.జి. 194/2014 | 16-6-2014 | అధిక బిల్లు తగ్గింపు |
| 12 యం.మోహనరావు,గుంటూరు | ఏ.ఇ. డి-6 , ఇతరులు | కాలిన మీటరు గురించి | సి.జి. 197/2014 | 29-4-2014 | 1300 పరిహారం మంజూరు |
| 13 కొల్లి పిచ్చిరెడ్డి, మోతుకూరు | ఏఇ, ఇతరులు,చుండూరు | మీటరు అనధికార షిఫ్టింగు గురించి | సి.జి 53/2014 | 29-8-2014 | కనీస చార్జీలు రద్దు |
| 14 కె.చంద్రశేఖర్, గుంటూరు | ఏ.ఇ. డి-4 , ఇతరులు | అధిక బల్లు గురించి | సి,జి. 57/2007 | 1-3-2 | బిల్లు తగ్గింపుకి ఆదేశం |

## గుంటూరు జిల్లా ఫోరంలో సంఘ సభ్యులు సఫలీకృతమైన కేసుల వివరాలు

## (16-3-1991నుండి31-12-2017వరకు)

| ఫిర్యాదీ పేరు , చిరునామా | ఎవరిపై ఫిర్యాదు చేసారు‘? | ఎందు నిమిత్తం‘? | కేసు నంబరు | తీర్పు తేదీ | ఫలితము |
|---|---|---|---|---|---|
| 1 దార్ల చిన గోపయ్య | చంద్రా గ్యాస్ డీలర్, గుంటూరు | వంట గ్యాస్ కనెక్షన్ గురించి | సిడిఏ,88/1999 | 22/7/1999 | అనుకూలతీర్పు |
| 2 పి.అనసూయ | డాక్టర్.ప్రసాదరావు, గుంటూరు | సేవాలోపం గురించి | ఆర్.పి.88/1999 | | ॥ |
| 3 కెవి.రమణ | అపార్ట్‌మెంట్ ఓనర్ల సంఘం | మంచినీటి సమస్య గురించి | ఎఫ్.ఏ.702/2005 | 17/1/2005 | ॥ |
| 4 కె.ఎన్. శ్రీనివాసరావు | విద్యుత్ యస్ఇ, గుంటూరు | అధిక బిల్లు గురించి | ఎఫ్.ఏ.702/2005 | 17/1/2005 | ॥ |
| 5 దార్లచిన గోపయ్య | చంద్రా గ్యాస్ డీలర్, గుంటూరు | వంట గ్యాస్ కనెక్షన్ గురించి | సిడిఏ,676/1994 | | ॥ |
| 6 డివి.లక్ష్మీనారాయణ | ఐడియా సెల్‌ఫోన్ కంపెనీ,న్యూఢిల్లీ | రాంగ్ రీఛార్జి గురించి | సి197/2007 | 7/1/2007 | ॥ |
| 7 సి.హెచ్.వెంకటేశ్వర్లు | విద్యుత్ శాఖ , గుంటూరు | అధిక బిల్లు గురించి | సిడి, 817/1991 | 27/10/1992 | ॥ |
| 8 యస్.సుబ్రహ్మణ్యం | స్కూటర్ కంపెనీ | స్కూటర్ డిపాజిట్ గురించి | ఇపి. 37/1992 | /2/1993 | ॥ |
| 9 దార్ల చిన గోపయ్య | చంద్రా గ్యాస్ డీలర్, గుంటూరు | వంట గ్యాస్ కనెక్షన్ గురించి | సిడి,669/1991 | 28/6/1995 | ॥ |
| 10 సివి, భవానిశంకర్ | ఎలక్ట్రికల్ షాప్ , గుంటూరు | సేవాలోపం గురించి | సిడి, 246/1993 | 19/6/1993 | ॥ |
| 11 ఏ,సుబ్బారావు | లోహియా మిషన్స్ , కాన్పూర్ | స్కూటర్ డిపాజిట్ గురించి | సిడి, 362/1994 | 26/9/1994 | రాజీ |
| 12 యస్.లక్ష్మీనారాయణ | లోహియా మిషన్స్ , కాన్పూర్ | స్కూటర్ డిపాజిట్ గురించి | సిడి, 269/1994 | 8/11/1994 | ॥ |
| 13 యం.ఎల్.కాంతారావు | పోస్టల్ డిపార్ట్‌మెంట్, గుంటూరు | సేవాలోపం గురించి | సిడి, 84/ | 30/62003 | అనుకూలతీర్పు |
| 14 దార్ల చిన గోపయ్య | చంద్రా గ్యాస్ డీలర్, గుంటూరు | వంట గ్యాస్ కనెక్షన్ గురించి | ఇపి,83/1995 | 20/6/1997 | ॥ |
| 15 యం.ఎల్.కాంతారావు | విద్యుత్ శాఖ, గుంటూరు | సేవాలోపం గురించి | సిడి, 234 | 8/3/1998 | ॥ |
| 16 పి.అనసూయ | డాక్టర్.ప్రసాదరావు, గుంటూరు | సేవాలోపం గురించి | ఆర్.పి.214/1999 | 30/11/1999 | ॥ |
| 17 యం.యస్, రెడ్డి | హీరోహెూండా కంపెని,గుంటూరు | ॥ | సిడి, 74/2000 | 17/102000 | ॥ |
| 18 వి.వెంకటరావు | లోహియా మిషన్స్ , కా | స్కూటర్ డిపాజిట్ గురించి | సిడి, 13/1992 | 24/3/1992 | రాజీ |
| 19 డివిఎల్.నారాయణ | కేబుల్ ఆపరేటర్ , గుంటూరు | సేవాలోపం గురించి | సిడి, 43/20 | 11/12/2004 | రాజీ |
| 20 బి.సాంబశివరావు | కేబుల్ ఆపరేటర్ , గుంటూరు | సేవాలోపం గురించి | సిడి, 437/2004 | 30/3/2005 | రాజీ |
| 21 ఏ.శ్రీనివాసరావు | ఫైనాన్స్ కంపెనీ, గుంతూరు | | సిసి,94/2011 | 30/9/2011 | అనుకూలతీర్పు |
| 22 డివి.లక్ష్మీనారాయణ | డిపిఆర్‌ఓ. గుంటూరు | ॥ | సిసి,204/2010 | 7/12/2010 | అనుకూలతీర్పు |
| 23 డివి.లక్ష్మీనారాయణ | డిపిఆర్‌ఓ. గుంటూరు | ॥ | పిపి,10/2011 | 30/6/2011 | రాజీ |
| 24 రమణ మహర్షి | సెల్‌ఫోన్ షాపు, గుంటూరు | ॥ | సిసి, 172/2014 | 17/12/2014 | రాజీ |
| 25డివి.లక్ష్మీనారాయణ | జిల్లాకోర్టు కాపిసెక్షన్,గుంటూరు | ॥ | సిసి,135/2016 | 12/1/2017 | రాజీ |
| 26 డివి.లక్ష్మీనారాయణ | వెబ్ డిజైనరు,గుంటూరు | ॥ | సిసి,84/2017 | 5/10/2017 | అనుకూలతీర్పు |

## విద్యుత్ అంబుడ్స్‌మన్‌లో (హైదరాబాద్) సభ్యులు సఫలీకృతమైన కేసుల వివరాలు

| ఫిర్యాదీ పేరు , చిరునామా | ఎవరిపై ఫిర్యాదు చేసారు‘? | ఎందు నిమిత్తం‘? | కేసు నంబరు | తీర్పు తేదీ | ఫలితము |
|---|---|---|---|---|---|
| 1 డివి.ఎల్. నారాయణ,గుంటూరు | యస్.ఇ, ఇతరులు | ఉమ్మడి సేవాలోపాల గురించి | అప్పీలు 3/2005 | 10-1-2006 | సమస్య పరిస్కారం |
| 2 పివి. సుబ్బారావు, గుంటూరు | ఏ.ఇ , డి-8 , ఇతరులు | అధిక బిల్లు గు | అప్పీలు 1/2005 | 14-10-2005 | బిల్లు తగ్గింపుకి ఆదేశం |
| 3 పి,శ్రీనివాసరెడ్డి, గుంటూరు | ఏ.ఇ , డి-1 , ఇతరులు | బరస్ట్ మీటరు డబ్బువాపస్ కొరక | అప్పీలు 22/2006 | 28-12-2006 | డబ్బు వాపస్‌కి ఆదేశాలు |
| 4 కొల్లి పిచ్చిరెడ్డి, మోతుకూరు | ఏఇ, ఇతరులు,చుండూరు | మీటరు షిఫ్టింగు గురించి | అప్పీలు 53/2014 | 29-8-2014 | కనీస చార్జీలు రద్దు |

# వినియోగదారుల సహాయ, సంక్షేమ కేంద్రం.

## రిజిస్టర్డు నంబరు- 92/1991 ,4/14, బ్రాడీపేట, గుంటూరు-522002.ఏపి.

## 15-3-1991 నుండి 31-12-2017 వరకు కార్య క్రమాల వివరాలు

1) లోకాయుక్త (హైదరాబాద్) సంస్థలో దాఖలు చేసిన మొత్తం కేసుల సంఖ్య- 44
2) జిల్లా వినియోగదారుల ఫోరంలో దాఖలు చేసిన మొత్తం కేసుల సంఖ్య- 56
3) రాష్ట్ర వినియోగదారుల కమీషన్‌లో (హైదరాబాద్) దాఖలు చేసిన మొత్తం కేసుల సంఖ్య- 24
4) జాతీయ వినియోగదారుల కమీషన్‌లో (న్యూ ఢిల్లీ) దాఖలు చేసిన మొత్తం కేసుల సంఖ్య- 24
5) విద్యుత్ ఫోరంలో (తిరుపతి) దాఖలు చేసిన మొత్తం కేసుల సంఖ్య- 20
6) విద్యుత్ అంబుడ్సమన్‌లో (హైదరాబాద్) దాఖలు చేసిన మొత్తం కేసుల సంఖ్య- 7
7) రాష్ట్ర సమాచార కమీషన్‌లో (హైదరాబాద్) దాఖలు చేసిన మొత్తం కేసుల సంఖ్య- 17
8) కేంద్ర సమాచార కమీషన్‌లో (హైదరాబాద్) దాఖలు చేసిన మొత్తం కేసుల సంఖ్య- 1
9) యం.ఆర్. టి.పి కమీషన్‌లో (న్యూఢిల్లీ) దాఖలు చేసిన మొత్తం కేసుల సంఖ్య- 10
10) సమాచార హక్కు చట్టం క్రింద దాఖలు చేసిన మొత్తం దరఖాస్తుల సంఖ్య- 76
11) మొత్తం ఉత్తర ప్రత్యుత్తరాల సంఖ్య-660
12) మొత్తం సంఘ కార్య నిర్వాహక వర్గ సమావేశాల సంఖ్య- 131
13) మొత్తం సంఘ సాధారణ వర్గ సమావేశాల సంఖ్య- 29
14) మొత్తం చైతన్య సమావేశాల సంఖ్య-19
15) వినియోగదారుల హక్కులు గురించి ప్రచారం-రెండు ఉచిత బుక్‌లెట్‌లు, పత్రికల్లో వ్యాసాలు
16) వినియోగదారుల 11 క్లబ్‌ల 2 విద్యా సంవత్సరాల కార్యక్రమాలు-
17) సంఘ ఆదాయ, వ్యయాల వివరాలు-
18) సంఘం సఫలీకృతమైన కొన్ని ముఖ్యమైన కేసుల వివరాలు-
19) సంఘ సభ్యులు సఫలీకృతమైన కొన్ని ముఖ్యమైన కేసుల వివరాలు-

### 1) లోకాయుక్త సంస్థలో (హైదరాబాద్) దాఖలు చేసిన మొత్తం కేసుల వివరాలు

సి, నంబరు-111/1994, 265/1995, 134(/1995, 167/1996, 176/1996, 261/1996, 543/1996, 733/1996, 817/1996, 1715/1996, 1791/1996, 106/1997, 449/1997, 448/1997, 1349/1995, 320/1997, 639/1998, 1090/1998, 1372/1998, 1090/1998, 456/1999, 335/1999, 747/1999, 866/1999, 1163/1999, 332/2000, 673/2000, 748/2000, 875/2000, 68/2001, 423/2001, 510/2001, 738/2002, 890/2002, 34/2003, 339/2003, 137/2004, 858/2004, 1001/204, 698/2006, 757/2005, 616/2008, 1636/2010 .4856/2015.మొత్తం 44

### 2) జిల్లా వినియోగదారుల ఫోరంలో (గుంటూరు) దాఖలు చేసిన మొత్తం కేసుల వివరాలు

632/1991, 669/1991, 736/1991, 817/1991, 842/1991, 13/1992, 23/1992, 107/1992, 196/1992, 197/1992, 198/1992, 199/1992, 37/1992, 47/1993, 242/1993, 87/1993, 333/1993, 246/1993, 265/1994, 261/1994, 363/1994, 362/1994, 654/1994, 101/1996, 265/1994, 83/1995, 152/1996, 9/1997, 173/1997, 151/1997, 236/ 1997, 234/1997, 127/1998, 214/1999, 84/2002, 138/2002, 318/2002, 58/2003, 81/2003, 121/2003, 211/2003, 43/2004, 371/2004, 133/2004, 58/2004, 193/2004, 311/2004, 437/2004, 188/2009, 204/2010, PP10/2011, సిసి,94/2011, పిపి10/2011, సిసి,172/2014.,సిసి.135/2016 ,సిసి.84/2017.పిపి.24/2017 మొత్తం-56

### 3) రాష్ట్ర వినియోగదారుల కమీషన్‌లో(హైదరాబాద్) దాఖలు చేసిన మొత్తం కేసుల వివరాలు

678/1993, 166/1993, 199/1992, 720/1993, 680/1993, 57/1994, 9/1995, 232/1995, 1454/1995, 583/1996, 2836/1998, 113/1996, 170/1996, 400/1997, 80/1998, 7/1999, 1634/1999, 192/1999, 88/1999, 371/2004, 332/2004, 702/2004, 211/2004, టి.ఆర్.ఎ 3/2011, మొత్తం- 24

### 4) జాతీయ వినియోగదారుల కమీషన్‌లో (న్యూ ఢిల్లీ) దాఖలు చేసిన మొత్తం కేసుల వివరాలు

26/1992, 1000/1995, 324/2003, 321/2003, 324/2003, 433/2004. మొత్తం -6

### 5) విద్యుత్ వినియోగదారుల ఫోరంలో (తిరుపతి) దాఖలు చేసిన మొత్తం కేసుల వివరాలు

సి.జి నంబరు-15/2005, 114/2005, 52/2006, 57/2006, 41/2006, 43/2006, 43/2006, 42/2006, 33/2007, 37/2008, 40/2008, 4/2009, 18/2009, 30/2009, 36/2009, 38/2009, 223/2011, 185/2014, 194/2014, 197/2014, 53/2014-2015, మొత్తం- 20

### 6) విద్యుత్ అంబుడ్స్‌మన్‌లో (హైదరాబాద్) దాఖలు చేసిన మొత్తం కేసుల వివరాలు

అప్పీలు నంబరు-1/2005, 3/2005, 4/2006, 22/2006, 11/2009, 548/2010, 65/2014,మొత్తం-7

### 7) రాష్ట్ర సమాచార (హైదరాబాద్) దాఖలు చేసిన మొత్తం కేసుల వివరాలు

37/SIC-KSR-2006, 2510/IC-DR/2006, 332/SIC-DR/2006, 12556/IC-DR/2009, 1302/5502/CIC/2010, 3968/APIC/C-CIC/2010, 852/APIC/C-CIC/2011 ,10856/ SIC/PVB/2012 , 870/SIC/MR./2012 , 1432/SIC/SPR/2015 , 32611/SIC/MR/2014 ,7235/CIC/2015, 15319/సిఐసి/2015, 29667/ఐసి-యంఆర్/2016,26150/సిఐసి/2015, 19645/యంఆర్/2016 మొత్తం-17

### 8) సమాచార హక్కు చట్టం క్రింద దాఖలు చేసిన మొత్తం అర్జీలు-76